## ఆయిల్ పామ్‌తో ఎక్కువ ఆదాయం



3




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 29 । జూన్ । 2025 పేజీలు 5


# 5.158 టీఎంసీల నీటి నిల్వ

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 28 కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులో నీరు తగ్గుముఖం పట్టాయి. ప్రాజెక్టులో 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 5.158 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఈఈ సోలేమాన్ శనివారం తెలిపారు. ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా.. మరో 131 క్యూసెక్కుల నీరు ఆవిరి అయిపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతన్నలు వర్షల కోసం ఆకాశం వైపు చూస్తూ..వర్షాలు సమృద్ధిగా కురవాలని వానమ్మకు వేడుకుంటున్నారు. ఈ ఏడాది సక్రమంగా వర్షాలు కురవకపోతే ప్రాజెక్టు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నాయి



# వన మహోత్సవానికి సమగ్ర ప్రణాళిక

2







# బిల్లులు పెండింగ్

5

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయలేం

-ఎనిమిది నెలలుగా అందని కోడిగుడ్ల బిల్లులు

-నాలుగు నెలలుగా అందని మధ్యాహ్న భోజనం బిల్లులు

# వన మహోత్సవానికి సమగ్ర ప్రణాళిక



## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 28 : వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా సమగ్ర ప్రణాళికతో సమాయత్తం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కలు సంరక్షించబడేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వన మహోత్సవం లక్ష్య సాధనకు ఆయా శాఖలు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, ఎల్.ఆర్.ఎస్ అనుమతుల మంజూరు అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. గత సంవత్సరం వన మహోత్సవం లో భాగంగా నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికాయి, ఎన్ని చనిపోయాయి అన్నది పరిశీలించి, చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కలు నాటిన ప్రతి చోట వివరాలతో కూడిన నేమ్ బోర్డు ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్ లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారిస్తూ, ఎస్టిమేట్ లు జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలను సిద్ధం చేస్తూ, వాటిని నాటేందుకు నిర్దేశిత ప్రదేశాలలో గుంతలు తవ్వించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నిర్ణీత గడువు లోపు నూటికి నూరు శాతం మొక్కలు నాటే లక్ష్యం పూర్తి కావాలని అన్నారు.

**ఫ్రై డే - డ్రై డే ప్రతి చోట అమలయ్యేలా చూడాలి...**

కాగా, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దోమల నివారణ కోసం ప్రతి ఆవాసంలో తప్పనిసరిగా ఫాగింగ్ జరిపించాలన్నారు. మురికి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, మంచినీటి వనరులతో కూడిన వాటిలో గంబూషియా చేప పిల్లలను వదలాలని సూచించారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు నమోదైతే, పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారా లేదా అన్నది సూపర్వైజరీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలు తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. కాగా, ప్లాట్ల (ఇంటి స్థలాల) క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్దీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్.ఆర్.ఎస్ రాయితీ అమలులో ఉన్నందున, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించేలా తగిన తోడ్పాటు అందించాలని సూచించారు. వారం రోజులలో ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హెూంమంత్రి షా క్షమాపణ చెప్పాలి



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 28: అంబేద్కర్ పై అనాలోచిత వాక్యాల పై క్షమాపణలను చెప్పాలని హెూం మంత్రి అమిత్ షా నీ ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్ట్ లు చేయడం సరికాదు -ఎస్ ఫ్ ఐ రేపు 29 న అమిత్ షా పర్యటనను అడ్డుకుంటాం అని ప్రశ్నిస్తే ఎస్ ఫ్ ఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ ను జిల్లా కమిటీ సభ్యులు రాజు ను అక్రమంగా చేయడం సరికాదు అని అన్నారు. నిజామాబాద్ జిల్లా కు ఇచ్చిన హామీలను అమలు చేయని కేంద్ర ప్రభుత్వన్ని ముక్తకంఠం తో విద్యార్థులు ప్రశ్నించాలని అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలని అన్నారు.

## టీఎన్జీవోఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా
# కాసం శివ కుమార్



కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 28. టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గంలో కామారెడ్డి జిల్లా పక్షాన రాష్ట్ర కార్యవర్గం లో ప్రాతినిధ్యం కోసం జిల్లా సంఘం విన్నపం మేరకు కామారెడ్డి జిల్లా నుండి గతంలో అర్బన్ తాలూకా కార్యదర్శిగా పనిచేసిన కాసం శివకుమార్ ని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవటం ద్వారా కామారెడ్డి జిల్లాకు టిఎన్జీఓస్ కేంద్ర సంఘం లో కార్యవర్గ సభ్యునిగా స్థానం కల్పించటం జరిగిందనీ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర సంఘం లో స్థానం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ కేంద్ర సంఘానికి జిల్లా సంఘానికి మధ్య సమన్వయ%శీ% చేస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపుతు నా ఎన్నికలు సహకరించిన జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ముల్క నాగరాజు లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల
# మంజూరు పత్రాలు

నాగిరెడ్డిపేట్,జూన్28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామంలోలబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు పత్రాలను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేసీ భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకొని సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య,హౌసింగ్ ఏఈ సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,అక్కంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి హైమాద్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీల సిద్ధిరాములు, నాయకులు మంగలి సంగయ్య కుమ్మరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో
# ఎక్కువ ఆదాయం



నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 28 ప్రపంచంలోనే అత్యధికంగా పంటనూనెల దిగుబడినిచ్చే పంటలలో ఆయిల్ ఫామ్ ప్రాధాన్యమైనదని మండల వ్యవసాయ అధికారిని నవ్య అన్నారు. మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సంవత్సరానికి ఎకరానికి 4 నుండి 6 టన్నుల నూనె దిగుబడి కలిగి ప్రపంచం మొత్తం వంట నూనెల ఉత్పత్తిలో ప్రముఖపాత్ర సంతరించుకున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంట నూనెలు – ఆయిల్పాయ్ (అన్ఎంఈఓ – ఓపి) పథకాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో ఉద్యానశాఖ వారు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని బహుళజాతి సంస్థ అయిన "హిందూస్తాన్ యునిలీవర్ లిమిటెడ్" వారికి మంజూరు చేశారు. ఆయిల్ ఫామ్ చట్టం 1993 ద్వారా అయిల్ పామ్ రైతు ప్రయోజనాల పరిరక్షణ కల్పించబడినది. ఈ చట్టం ద్వారా జిల్లాకు కేటాయించిన కంపెనీలు నర్సరీ పెంచి, రైతులకు మొక్కలు సరఫరా చేసి, రైతులకు తగు సాంకేతిక సలహాలు ఇచ్చి, జిల్లా పరిధిలో పామాయిల్ మిల్లు ఏర్పాటు చేసి ప్రతినెల ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల దగ్గర నుండి అయిల్ పామ్ గెలలను కొని కేవలం 14 రోజులలోపే నేరుగా రైతుల ఖాతాల్లోనికి డబ్బులు జమ చేసిందన్నారు.

వంట నూనెల ఉత్పత్తితో స్వయం సమృద్ధి సాధించే దిశగా ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం (అన్ఎంఈఓ – ఓపి) పథకం క్రింద మొక్కలు, ఎరువులు, అంతరపంట సాగు మరియు బిందు సేద్య పరికరాల ఏర్పాటు కోసం మొదటి నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరా విస్తీర్ణానికి మొత్తము 50,918/- ల వరకు పథకం నిబంధనలను అనుసరించి రాయితీ క్రింద చూపిన విధంగా ఇవ్వడం జ జరుగుతుందన్నారు. మొక్కల కోసం రైతు తన వాటా క్రింద మొక్క ఒక్కంటికి 20/- ల చొప్పున చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం పరికరాల ఏర్పాటు కోసం పథకం మార్గదర్శకాలను అనుసరించి రైతు తన వాటాను చెల్లించలసి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం మొక్కల ఎదుగుదలకు తీసుకోవలసిన తగు జాగ్రత్తలను సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యనాధికారి సుమన్, ఏఈఓ మధుసూదన్ రావు, ఫీల్డ్ ఆఫీసర్ హమీద్, హిందుస్థాన్ యూనిలీవర్ మేనేజర్ మోహన్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 28 నిజాంసాగర్ మండలంలోని బంజేపల్లి గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి బీమ్ రావు ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ చేసి ముగ్గు పోశారు. సందర్భంగా ఆయన మాట్లాడాతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పలు కుల సంఘాల నూతన భవనాల ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 28. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శనివారం పాలు నూతన కుల సంఘ భవనాలను శంకుస్థాపనలు, చేశారు. మండలంలోని చుక్కాపూర్, మాచారెడ్డి, ఎక్స్ రోడ్, గజ్య నాయక్ తాండ, సోమరి పేట్, అక్కాపూర్, ఎల్లంపేట తాండ గ్రామాలలోని ముదిరాజ్, యాదవ, కురుమ, నాయక్, రెడ్డి, బుడగ జంగాలు, సామాజిక వర్గాల కుల సంఘాల వారికి సంఘ భవనాలు, రేకుల షెడ్లు, టైల్స్, బోరు మోటర్ లు అన్ని రకాల పనులను ఎమ్మెల్యే సొంత నిధులతో పనులు చేపట్టి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆయనకు పలుకుల సంఘాలు, శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.





## నకిలీ విత్తనాలు అమ్మితే

# చట్ట పరమైన చర్యలు



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 28 నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కిషన్ ఆన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని అన్ని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలంలో రైతులు కావాల్సినంత విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎలాంటి కొరత లేదని తెలిపారు.విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని దుకాణదారులకు సూచించారు.రైతులను ఒరిజినల్ బిల్లులు ఇవ్వాలి అన్నారు.

# బిల్లులు పెండింగ్



నాగిరెడ్డిపేట్,జూన్28(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో పోషకాహారలోపాన్ని నివారించేందుకు, ఆకలితో విద్యార్థులు అలమటించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే.కాగా మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్లు,మధ్యాహ్న భోజన బిల్లులు రాకపోవడంతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకొంటున్నామని శనివారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి కార్యాలయంలో సిబ్బందికి మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గత ఎనిమిది నెలలుగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న గుడ్ల బిల్లులు రాలేదని,అలాగే మధ్యాహ్న భోజన బిల్లు కూడా నాలుగు నెలలనుంచి రావడం లేదని దింతో పెండింగ్‌లోనే బిల్లులు ఉండడంతో వచ్చే బిల్లులు మా వడ్డీలకే సరిపోతున్నాయని,నిత్యావసర ధరలు కూడా పెరగాయని అందువల్ల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయలేమని మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ లేని యెడల జులై 1 వ తేదీనుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి,16 తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.